# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 178 పేజీలు - 8 గురువారం 22 మే 2025



## సూట్‌కేసులో మహిళ మృతదేహం

**తొలి అక్షరం/బెంగళూరు,మే21:** బెంగళూరు నగర శివార్లలో బుధవారం ఉదయం అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. నగర శివార్లలోని చందాపుర ప్రాంతంలోని రైల్వే ట్రాక్ సమీపంలో ఓ సూట్‌కేస్ అనుమానాస్పదంగా పడి ఉంది. ఆ సూట్‌కేస్‌లో ఓ మహిళ మృతదేహం ఉండడంతో అందరూ నివ్వెరపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.బెంగళూరు నగర శివార్లలోని అనేకల్ తాలూకా పరిధిలోని చందాపుర రైల్వే బ్రిడ్జ సమీపంలో బుధవారం ఉదయం ఓ సూట్‌కేసును స్థానికులు గుర్తించారు. రైల్వే ట్రాక్ పక్కన పడి ఉన్న ఆ సూట్‌కేస్ కాస్తా అనుమానాస్పదంగా ఉండడంతో వెంటనే స్థానిక సూర్యానగర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. సూట్‌కేసును తెరిచి చూడగా, అందులో ఓ మహిళ మృతదేహం ఉండటంతో వారు నివ్వెరపోయారు.

## తుపాకులతో గర్జించిన

# ఛత్తీస్‌ఘడ్

- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- అగ్రనేత,పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం
- ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా
- వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం
- గణపతి తరవాత బాధ్యతలో చేపట్టిన నంబాల
- కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి





**తొలి అక్షరం/బీజాపూర్,మే 21:** ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు వివరాలు 2లో

## ట్రంప్ ఒత్తిడికి

- పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం
- రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సిఎం రేవంత్

# తలొగ్గిన మోడీ



**తొలి అక్షరం/హైదరాబాద్,మే21:** మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పహల్గాం దాడి తర్వాత దేశం అంతా ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచిందని.. కానీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా మోదీ ప్రభుత్వం వెనకడుగు వేసిందని.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని విమర్శించారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ దేశానికి వన్నె తెచ్చిన నేత రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. 18 ఏండ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి సొంతమని అన్నారు. 1971 పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ యుద్ధం చేసి బలమైన గుణపాఠం చెప్పారని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. పాక్ ను రెండు ముక్కలు చేసి శాస్వత గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్ పై తీవ్ర వాద ముసుగులో దాడి జరిగితే ఇందిరాగాంధీ తెగువ గుర్తు చేసుకొస్తుందని అన్నారు. దాదాపు 54 ఏండ్ల తర్వాత కూడా ఉక్కు మహిళ తెగువను ప్రపంచం గుర్తు చేసుకుంటుందని అన్నారు. తీవ్రవాదంపై పోరాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ కేంద్రానికి అండగా నిలిచామని.. క్యాండిల్ ర్యాలీతో తెలంగాణలో కేంద్రానికి మద్ధతుగా ర్యాలీ చేశామని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా కంగ్రెస్ తో పాటు ప్రజలందరూ అండగా ఉన్నప్పటికీ.. ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయి వచ్చిన అవకాశాన్ని మోదీ ప్రభుత్వం వివరాలు 2లో

## కావాలనే కాళేశ్వరం

# విచారణ జాప్యం

- ఇంకెంతకాలం విచారణ చేయిస్తారు
- నోటీసులు అందాక స్పందిస్తా..వచారణకు హాజరవుతా...
- మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ స్పష్టీకరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,మే21:**కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణను కాలయాపన చేస్తూ.. కేసును నీరు గారుస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇంకెంతకాలం విచారిస్తారని అన్నారు. ఇదంతా కావాలనే చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ఇక తనకు నోటీసులపై స్పందిస్తూ విచారణకు వందశాతం హాజరవుతానని రాజేందర్ స్పష్టం చేశారు. అయితే ఇంత వరకు ఎలాంటి నోటీసులు తనకు అందలేదని ఆయన తెలిపారు. అయితే తనకు నోటీసులు పంపిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. తనకు నోటీసులు అందిన అనంతరం ఈ విషయాన్ని పార్టీలో చర్చించి.. అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా తాను ముందుకు వెళ్తానన్నారు. బుధవారం ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నీది.. నువ్వు ఎలాంటి విచారణ అయినా చేయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. గతంలో దేవరాయాంజాల్ భూముల విషయంలో కేసీఆర్ చేసిన తప్పే.. వివరాలు 2లో



## రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

- ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారన్న ఖర్గే
- తండ్రితో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న రాహుల్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 21:** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక వివరాలు 2లో

## రెండ్రోజుల పాటు

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

- ఈదురు గాలులతో కూడా వానలు పడే ఛాన్స్
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణశాఖ



**తొలి అక్షరం/విశాఖపట్టణం/హైదరాబాద్,మే 21:** తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయు గుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూడా వివరాలు 2లో



మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

# సునీతకు షాక్

- గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు

## కాంగ్రెస్, బిజెపి

# కుమ్మక్కు రాజకీయాలు

- కెసిఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర
- ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం
- కెసిఆర్‌కు నోటీసులపై కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/నల్లగొండ,మే21:** నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని,బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థ పై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలి కొదిలి తమకు నోటీసులిస్తు న్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన వివరాలు 2లో

## నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ

- సోనియా, రాహుల్ 142 కోట్లు లబ్ది పొందారు
- ప్రత్యేక కోర్టులో ఇడి సంచలన ఆరోపణలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే21:** నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు లబ్ది పొందారని పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. ఈ నేరంలో వారు రూ.142 కోట్లు లబ్ది పొందారని ఆరోపించింది. నేరపూరిత ఆర్జనతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, తర్వాత కూడా వారు అదే పంథాను కొనసాగించారని పేర్కొంది. బుధవారం దిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ ఈ వాదనను వినిపించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. వివరాలు 2లో

## ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. పాకిస్తాన్ విషయంలో అమెరికాకు లొంగిపోయి వెనకడుగు వేసిన మోదీ.. గొప్పల కోసం పార్టీ శ్రేణులను వీధుల్లో తిప్పుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచక్షణ కోల్పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. మొట్ట మొదట కేంద్రానికి అండగా నలిచింది తెలంణ ప్రభుత్వమని. క్యాండిల్ ర్యాలీ తీసి కేంద్రానికి, బలగాలకు అండగా నిలిచామని అన్నారు. ఆ రోజు తాము చేసిన దానికి అభినందించడానికి నోరు కూడా రాలేదని విమర్శించారు. మహాత్మా గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం అసువులు బాసారని, రాజీవ్ విగ్రహంపై సంకుచిత ఆలోచనతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు దేశం అంతా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. దేశ ప్రజల హక్కులను, స్వాతంత్ర్యా న్ని కాపాడటానికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా సీఎం చెప్పారు.

## రాగల మూడ్రోజులు వర్షాలు

### - అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం సూచన

**తొలి అక్షరం/హైదరాబాద్,మే21:** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తం గా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశ ముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదే శించారు. పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. ఇక వాతావరణశాఖ ప్రకారం మరో రెండు రోజులు వర్షాలు పడతా యన్న సీఎం అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

## తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర

- బిజెపి, బిఆర్ఎస్, టిడిపి ఏకమయ్యాయి
- ఎంపి మల్లు రవి సంచలన ఆరోపణలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే21:** తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు పనిగట్టుకుని ఇదే పనిలో ఉన్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేయబోతున్నాయని బాంబు పేల్చారు. ముగ్గురు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుంద న్నారు. కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులకు కాంగ్రెస్‌కి సంబంధం లేదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా? ఎంతో మంది మాజీ ముఖ్య మంత్రులు జైలుకి వెళ్ళారు అని అన్నారు. బిహార్ లో లాలు ప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లలేదా? కేసీఆర్, హరీష్, ఈటెల కమిషన్ ముందు హాజరు కావాలన్నారు. నోటీసులు అందక పోవడం మనం ఏమైనా అమెరికాలో ఉన్నామా? విద్యుత్ కమిష న్ విషయంలో కెసిఆర్ తప్పు చేశారు. ఇప్పుడైనా కాళేశ్వరం కమిషన్ కు సహకరించాలని మల్లు రవి సూచించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులోభాగంగా నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని పేర్కొంది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని తెలిపింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ చేస్తున్నామని తెలిపింది. ఆస్తులు ఉన్న ప్రాంతాల్లో (ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.

## తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

(మొదటి పేజీ తరువాయి)

ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్ల రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లెమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

## కావాలనే కాళేశ్వరం విచారణ జాప్యం

(మొదటి పేజీ తరువాయి)

నేడు నువ్వు చేస్తున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ మండిపడ్డారు. నువ్వు మమల్ని బెదిరిస్తే భయపడమన్నారు. కేంద్రంలో తమ పార్టీనే అధికారంలో ఉందని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. నీ చిట్టా అంతా తమ చేతిలో ఉందన్నారు. నీ దిక్కుమాలిన చిల్లర గాళ్ళతో మాట్లాడిస్తే తాను వెనక్కి పోనంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. అయితే ఈ బ్యారేజీలోని పలు పిల్లర్లు 2023లో కుంగాయి. ఈ అంశం నాటి ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాస్త్రంగా మలుచుకుంది. 2024లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే.. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో ఈ బ్యారేజీ నిర్మాణంపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇక ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. నంతరం ఈ అంశంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పీసీ ఘోష్ సారథ్యంలో విచారణ కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ విచారణలో భాగంగా పలువురు ఉన్నతాధికారులతోపాటు సిబ్బందిని సైతం ప్రశ్నించింది. అలాగే పలువురు స్వచ్ఛందంగా ఈ విచారణకు హాజరై.. పలు విషయాలను జస్టిస్ పీసీ ఘోష్‌కు వివరించారు. సీఎం కేసీఆర్‌తోపాటు ఆయన కేబినెట్‌లో మంత్రులుగా వ్యవహ రించిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 5వ తేదీన కేసీ ఆర్, జూన్ 6వ తేదీన హరీశ్ రావు.. అలాగే జూన్ 9వ తేదీన ఈటల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ కేబినెట్‌లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పని చేసిన సంగతి తెలిసిందే.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతకు షాక్

- గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే21:** తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడు తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

## హయత్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగివున్న డిసిఎంను ఢీకొన్న కారు
- ప్రమాదంలో ముగ్గురు వ్యక్తుల దుర్మరణం



**తొలి అక్షరం/రంగారెడ్డి,మే21:** హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను గడ్డ పార సహాయంతో పోలీసులు బయటకు తీశారు. మృతులు చంద్రసేనా రెడ్డి, త్రినాథ్ రెడ్డి, వర్షిత్ రెడ్డిగా గుర్తించారు. వీరంతా కుంట్లూరు గ్రామానికి చెందిన వారని పోలీసులు వెల్లడించారు. మరోవైపు మృతుల బంధువులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి సైతం విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాదంతో కుంట్లూరులో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన అలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డిని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశ ముద్దుబిడ్డ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్టు చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకరణను అమలు చేశారు. సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984 నుంచి 1989 డిసెంబర్ 2 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. తమిళ ఈలం ఆత్మాహుతి దాడిలో ఆయన దుర్మరణం చెందారు.

## రెండ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈదురుగాలులతో కూడా వర్షాలు పడనున్నాయని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో పలు జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందంటున్నారు. పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు. అటు తెలంగాణలోనూ పలు రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు పడనున్నా యని వాతావరణ శాఖ తెలిపింది. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతాలు, పరిసరాలను ఆనుకొని ఉన్న దక్షిణ తెలంగాణపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల విస్తరించి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.గురువారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలుపడుతాయని తెలిపింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. అలాగే, శుక్ర, శని, ఆదివారాల్లోనూ హైదరాబాద్ సహా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వానలు పడుతాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది

## కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

కమీషన్ల పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమీషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు చేరుకున్న సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**● కాంగ్రెసు పార్టీ జిల్లా నాయకులు తొర్ర విష్ణు నేత**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తొర్ర విష్ణు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే పార్టీ పదవులు ,నామినేటెడ్ పదవులు ఇవ్వాలని పీసీసీ , డీసీసీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.అధికారంలోకి రాగానే వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులకు , కార్యకర్తలకు ఎలాంటి పదవులు ఇవ్వొద్దు అని అన్నారు . 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కాకుండా వేరే అభ్యర్థుల విజయం కోసం ఎన్నికల ప్రచారం చేసిన వారికి , 2020 తరువాత పార్టీలో చేరిన వారికి మరియు బిఆర్ఎస్ పార్టీలో ఉండి అక్కడ పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీని, అప్పటి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ , ప్రస్తుత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని కూడా విమర్శించిన నేతలు కూడా ఈరోజు అధికారంలోకి రాగానే కారు దిగి చెయ్యి పట్టుకున్న నేతలకు ఎలాంటి పదవులు ఇవ్వొద్దు అని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి జెండా మోసి జైకొట్టిన కార్యకర్తలకు పెద్ద పీట వేయాలని కోరారు. డబ్బులు ఉన్న నాయకుడు వద్దు. పార్టీ కోసం ప్రాణం ఇచ్చే నాయకునికి పగ్గాలు అప్పగించాలని అధిష్ఠానాన్ని కోరారు.

# ఆత్మకూరులో పాడి రైతుల అవగాహన సదస్సు

**● హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహణ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం మండల కేంద్రంలో హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ రీజినల్ హెడ్ వరప్రసాద్ మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రైతుల యొక్క ఆదాయం రెట్టింపు చేయడం కొరకు ఆర్థికంగా మరియు సామాజిక భద్రతను కల్పిస్తుందన్నారు. అదేవిధంగా హెరిటేజ్ డైరీ మొత్తం భారత దేశంలోని 13 రాష్ట్రాలలో 3 లక్షలకు పైగా రైతులతో ఒక రోజుకు 19 లక్షల లీటర్ల పాలను సేకరిస్తుందని అందుకు అనుగుణంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ హెరిటేజ్ పాల శీతలీకరణ కేంద్రం ద్వారా ఒక రోజుకు 6000 వేల లీటర్ల పాలను 310 మంది రైతుల నుండి 25 గ్రామాల ద్వారా పాలను సేకరిస్తున్నట్టు ఆయన తెలిపారు. పాలు పోసే ప్రతి రైతుకు నేరుగా రైతు యొక్క బ్యాంకు అకౌంట్ లోనే పాల బిల్లులను ప్రతి పది రోజులకు ఒకసారి జమ చేయడం జరుగుతుందన్నారు. పాలు పోసే ప్రతి రైతుకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు ఆయన తెలియజేశారు. హెరిటేజ్ డైరీ నుండి సబ్సిడీ ద్వారా దానా మరియు క్యాల్షియం మినరల్ మిక్చర్ ను పాడి పశువులకు ప్రమాద బీమా సౌకర్యం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ డైరీ మేనేజర్ బుచ్చిబాబు, ఆత్మకూరు(ఎం)పాల సేకరణ అధికారి పైళ్ల ప్రశాంత్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు యువకుల కుటుంబాలను ఓదార్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**తొలి అక్షరం/హైయత్ నగర్ మే21:** హైదరాబాద్ నగర శివారు హయత్ నగర్ లో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. యువకుల భౌతిక కాయాన్ని సందర్శించి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. వేగంగా డ్రైవ్ చేయడం ప్రమాదకరమైనది.దయచేసి వేగంగా డ్రైవ్ చేయకండి మరియు అజాగ్రత్తగా డ్రైవ్ చేయకండి. మీ ప్రాణం మరియు ఇతరుల ప్రాణాలను రక్షించడానికి,వేగ పరిమితిలో ఉండండి మరియు సురక్షితమైన డ్రైవింగ్ చేయండి. రెప్పపాటులో జరిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు మనోవేదనను అనుభవిస్తున్నాయి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 34 వర్ధంతి వేడుకలు





**తొలి అక్షరం/రామన్నపేట మే 21:** రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళు లర్పించినారు రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేసినారు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ మొహమ్మద్ నాసర్ మాజీ ఎంపిటిసి వనం హర్షిని చంద్రశేఖర్ మహమ్మద్ రేహాన్ కొత్తపల్లి అబ్రహం కుమార్ మేడి శంకరయ్య బొడ్డు సాలయ్య మొహమ్మద్ అకరం కేశవ్ దాస్ వెంకటేశం వనం నరసింహ కోట సుధాకర్ పున్న అమరేందర్ గురుకు శివ బొడ్డు శంకరయ్య గౌలుసుల ప్రసాద్ లెక్కల ప్రవీణ్ అనంత కుమార్ కేశవ దాసు ఉదయ్ గోవర్ధన్ లింగస్వామి నజీర్ మల్లేష్ పాల్గొన్నారు.

# యాసిడ్‌తో నోరు కడగాల్సి వస్తుంది జాగ్రత్త కేటీఆర్

**● ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే21:** ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్లగొండలో మాట్లాడిన మాటలు చూస్తుంటే ప్రజలు ముక్కుమీద వేలు వేసుకునేలా ఉన్నాయారు. మరొకసారి ఎమ్మెల్యేలు,మంత్రుల గురించి మాట్లాడితే కేటీఆర్ నోరును యాసిడ్ పోసి కడుగుతామన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత మదంతో కేటీఆర్ పిచ్చి ఎక్కి మాట్లాడుతున్నారు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వైపు సంక్షేమం, ఓ వైపు అభివృద్ధి చేస్తుంటే నల్గొండకు వచ్చి అవాకులు చెవాకులు మాట్లాడుతున్న కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవలన్నారు. నల్లగొండ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకట రెడ్డి గురించి,ఎమ్మెల్యేల గురించి నోరు జారీ మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. తెలంగాణలో ప్రాజెక్టులపై తాగు,సాగు నీటిపై సమీక్ష సమావేశలతో ప్రాజెక్టులను, కాల్వలను ముందుకు తీసుకొని పోతుంటే మంత్రుల గురించి మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందన్నారు.మీ పది ఏళ్ల పాలనలో ఎక్కడ అభివృద్ధి కాలేదన్నారు.మీ పది ఏళ్ల పాలనలో మీ నాయనా, మీ బావ, చెల్లె దోపిడీకి తెలంగాణ రాష్ట్రం నష్టానికి గురైందన్నారు. నల్గొండ జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేల గురించి మాట్లాడే నైతిక విలువలు మీకు లేవన్నారు. నల్లగొండ జిల్లా అన్నం పెట్టే జిల్లాగా మారింది దాన్ని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు చేసిన అప్పులు తీర్చుకుంటు రేవంత్ రెడ్డి అన్నిటినీ సరిదిద్దుకుంటూ పాలనా అందిస్తున్నారని అన్నారు. మీవి కమిషన్ దందా, కాళేశ్వరం దందా,లిక్కర్ దందా , మిషన్ భగీరథ స్కామ్ ,గోర్ల,బర్ల స్కామ్, అన్ని స్కాములను గుర్తు చేసి వెయ్యి ఎలుకలు తీన్న పిల్లి తీర్థ యాత్రలుకు పోయినట్టు కేటీఆర్ మాటలు ఉన్నాయన్నారు. మరొకసారి ఎమ్మెల్యేలు,మంత్రుల గురించి మాట్లాడితే కేటీఆర్ నోరును యాసిడ్ పోసి కడుగుతామన్నారు.

# గునిగంటి బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 21:** మహబూబాబాద్ జిల్లా, చిన్న గూడూరు మండలం, గుండంరాజుపల్లి గ్రామం,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గునిగంటి రాజన్న,గునిగంటి మోహన్, గునిగంటి జగన్,తండ్రి గునిగంటి బుచ్చయ్య ఇటీవలే మృతి చెందగా విషయం తెలుసుకొని స్వగ్రామానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినా.తెలంగాణ ఉద్యమకారులు ఈ కార్యక్రమంలో లెక్చరర్ గుదే వీరన్నగౌడ్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దేవోజి నాయక్, తొలి అక్షరం మహబూబాబాద్ జిల్లా బ్యూరో అంబాల కుమార్, ఉదయ అక్షరం మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తక్కలపల్లి శ్రీనివాస్,తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకులు దారావత్ భాస్కర్,మొలకల నరేష్, వీరబోయిన నరేష్, గునిగంటి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 09,15 చదరంగం పోటీల ఎంపికలు





**తొలి అక్షరం/మహబూబ్ నగర్ జిల్లా, మే 21:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో రవీందర్ భారతి హై స్కూల్‌లో 21 బుధవారం నా జరిగిన మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 15,అండర్ 09 బాలికలు మరియు బాలుల చదరగ పోటీలు నిర్వహించిన్నారు.అధిక సంఖ్యలో పాలొగొన్నా చందరగా క్రీడాకారులు అండర్ 09 బాలుల విభాగలో చార్విక్ శౌర్యా, సుమీత్ కుమార్,శ్రీమాన్ రెడ్డి మరియు అండర్ 15 బాలుల హవీష్, భావిక్,అర్షిత్, సాయి వరణ్ అదేవిదంగా అండర్ 15 బాలికల విభాగలో అపూర్వ బిట్ర గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి చదరంగ పోటీలకు ఎంపిక చేయడం జరిగింది.ఈ నెల రాష్ట్ర స్థాయి చదరంగ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా చెస్ కార్యదర్శి మంగ్యం, చీఫ్ ఆర్బిటర్ జగన్, భాస్కర్, రాజేశ్వర్,చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆలేరుకు బదిలీపై వచ్చి భాద్యతలు చేపట్టిన తహసీల్దార్ ఆంజనేయులు

**- ఆలేరు పట్టణ కాంగ్రెసు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సన్మానం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి రామన్నపేట మండలం నుండి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ వి.ఆంజనేయులుని ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం రోజున శాలువతో సన్మానిచంటం జరిగినది.ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పోరళ్ళ సతీష్, మన్నె సంతోష్, అంగిడి ఆంజనే యులు, కర్రే అజయ్, పర్రె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మినిస్టర్ క్వార్టర్స్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి

**- పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే21:** భారతదేశం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాజీవ్ గాంధీ చిత్రప టానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకేరకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.

# స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే21:** భారతదేశం మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని సోమాజిగూడాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇతర నేతలతో కలిసి పులా మాల వేసి ఘన నివాళులర్పించారు.

# శ్రీ రేణుక తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నేత యశిల్ గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే21:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బండ సోమారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని కళ్యాణ మహెూత్సవానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అందరిని చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కటిక జంగయ్య, నానం కృష్ణ ,గ్రామ పెద్దలు, యువకులు శివ, మణికంఠ, బన్నీ, శ్రీనాథ్, సాయి, బాను, శ్రీకాంత్,సాయి,శివ,భక్తులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.







## డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 21:** గుండం రాజుపల్లిలో ఇటీవల మృతి చెందిన గునిగంటి బుచ్చాలు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి,సంతాపం తెలిపిన అనంతరం వారి కుమారులైన బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గునిగంటి కమలాకర్ ,సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి రాజన్న , గునిగంటి జగన్ ,గుండం రాజుపల్లి మాజీ సర్పంచ్ గునిగంటి మోహన్ పరామర్శించిన నరసింహులపేట మండల బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల శ్రీనివాసరెడ్డి, జిల్లా జాగృతి నాయకులు గంధసిరి వేణు, చిన్నగూడూరు మండల బిఆర్ఎస్ నాయకులు బొమ్మకంటి వెంకట్ గౌడ్,మహబూబాబాద్ 23వ వార్డు బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ కుమ్మరికుంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మే 21:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందినటిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులుఆవుల శ్రీధర్ సోదరి వివాహానికి హాజరైనకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నూతన ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డిమార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్.జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాంమాజీ మండల యూత్ అధ్యక్షులు ఆవుల నరేందర్కర్రె శ్రీను టిఆర్ఎస్వి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో ఎరువుల షాపులో విస్తృతంగా తనిఖీలు


**- విజిలెన్స్,పోలీస్,వ్యవసాయ శాఖ అధికారులు**



**తొలి అక్షరం/నెక్కొండ మే 21:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జిల్లా విత్తన టాస్కోర్స్ బృందం మరియు పోలీసు శాఖ అధికారులు పలు విత్తన షాపులను తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీ లలో విత్తన స్టాక్ రిజిస్టర్ లు,బిల్ బుక్స్, విత్తన నిల్వలు,వాటికి సంబదించిన అనుమతి పత్రాలను పరిశీలి ంచారు, ముఖ్యంగా విత్తన ఇన్వాయిసులు, లాట్ నంబర్లను పరిశీలించారు.ఈ తనిఖిలలో విత్తన టాస్కోర్స్ బృందం ఏ డి ఏ కె,దామోదర్ రెడ్డి , సిఐ నెక్కొండ శ్రీనివాస్ , నెక్కొండ ఎస్సై మహేందర్,వ్యవసాయ అధికారులు టి,. కృష్ణ, సిహెచ్ . గోపాల్ రెడ్డి,నెక్కొండ ఏవో ఏ నాగరాజు పాల్గోన్నారు.


## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మా రెడ్డి అధ్యర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మండల నాయకులు, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ, మహిళా కాంగ్రెస్, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రియతమ నేత రాజీవ్ గాంధీకి ఘన నివాళి

- ఘనంగా మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు
- మండల అధ్యక్షులు జినుకల రమేష్



**తొలి అక్షరం/నర్సింహుల పేట మే 21:** ఉగ్రవాదం అంతమొందాలి: దివంగత నేత, మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాం.దేశానికి దిక్సూచి, ఐటీ రంగ అభివృద్ధి ప్రధాత, దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ఉగ్రమూక దాడికి బలైన రాజీవ్ జీనీ ఆశయం, స్ఫూర్తి మాకు, భవిష్యత్ తరాలకు ఎప్పుడూ స్ఫూర్తి దాయకమేదేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని నర్సింహుల పేట మండల అధ్యక్షులు జీనుకల రమేష్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం నర్సింహుల పేట మండల కేంద్రంలో చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు దశ్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలువాల శ్రీను, గ్రామపార్టీ అధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్, సల్ల మధు, అనిల్, గాడి పెల్లి శీను ,కాస యాకన్నా, దోమల యాదగిరి, చిర్ర సతీష్, రాజేష్, ఉపేందర్, ముకేశ్, ప్రశాంత్ రవి,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గునిగంటి కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 21:**మండలంలోని గుండం రాజుపల్లి గ్రామంలో గునిగంటి బుచ్చాలు మరణం అనంతరం వారి కుమారులైన డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న జిల్లా నాయకు లు జగన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ మరియు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు, ఆయన తో పాటు ఎమ్మెల్యే తమ్ముడు కోరం సురేందర్ , కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబాబు , గార్ల PACS చైర్మెన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ , బయ్యారం PACS చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ , బయ్యారం మండల నాయకులు నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ TWJIJU అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ మరియు మహబూబాబాద్ జిల్లా సాక్షి విలేకరులు మహబూబబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంగిరేకుల నరేష్ చిన్న గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి రాజు ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొని బుచ్చాలు చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.

## మండల కేంద్రంలో రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

**తొలి అక్షరం/నెక్కొండ మే 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మే 21 రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నెక్కొండ పట్టణంలోని రాజీవ్ గాంధీ సెంటర్లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ 90వ, దశకంలోనే భారత దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని,భారత దేశానికి తీసుకొచ్చారని, మన దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు. అలాగే మన దేశంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ ని అన్నారు. ఆయన అడుగు జాడల్లో మనమందరం నడువాల్సిన అవసరం ఉందని, ఆయన ముందుచూపుతో భారత దేశంలో తీసుకువచ్చిన ఐటి విప్లవం వలనే నేడు భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ అద్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, శ్రీరామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీల చైర్మన్లు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఓ బి సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ ఖలీల్, కొత్తపల్లి రత్నం, రావుల మైపాల్ రెడ్డి , ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుద్య తిరుమల్ చౌహన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కొల్లి సుబ్బారెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి, భానోత్ శంకర్, చల్లా పాపిరెడ్డి, ఎండి అన్వర్,ఎస్ కే షబ్బీర్, దూదిమెట్ల రాజు, ఎండి ఇబ్రహీం ఖాన్, తోపనపల్లి గ్రామ అధ్యక్షుడు ఒర్రె సూరయ్య, మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్, బొల్లెపల్లి సురేష్, కోల లక్ష్మణ్, బానోతు శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మౌటం కృష్ణంరాజు, కొత్తకొండ గణేష్, నేతుల సారంగపాణి యాదవ్, మహమ్మద్ అఫ్జల్ , షేక్ యాకుబ్ పాషా, పెద్దకాసు మల్లయ్య, జంజాల యాకూబ్, తాళ్లపల్లి భాస్కర్, ఎస్ కే యాకూబ్ పాషా, కొంగర శ్రీనివాస్, ఎండి సలీం, తోకల కుమార్ యాదవ్, తాటికాయల యాకయ్య, కన్నెబోయిన రామచందర్ తదితరులుపాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

- ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కే.ఆర్ నాగరాజు



**తొలి అక్షరం/కాజీపేట్ మే22:** నవభారత నిర్మాత రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు నేషనల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉదయ్ భాను చిట్ మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కడి శివ చరణ్ ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె. ఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో సుమారు 60 మందితో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం తల సేమియా వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యులు ఇ.వి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అశ్విన్ రాథోడ్, రమాకాంత్ రెడ్డి, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, వర్ధన్నపేట్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బస్కే ప్రణయ్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్



**తొలి అక్షరం/మరిపెడ మే 21:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మరిపెడ పట్టణంలోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి అప్సర్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవికాంత్,మరిపెడ పట్టణ యువ నాయకుడు బంక ప్రమోద్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీతేజావత్ అఖిల్ నాయక్, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీసభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 21:** వరంగల్ జిల్లా కేసముద్రం లో ఎం.కె ఫంక్షన్ హల్ లో ఆవుల శ్రీనివాస్ బావమరిది కూతురు తేజశ్విని -వినయ్ కుమార్ ల వివాహ వేడుక కి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇదునూరి సాయికృష్ణ, రెడ్లవాడ మాజీ ఉపసర్పంచ్, బర్ల వీరభద్రం గడుదాస్ వేణుగోపాల్, పోరండ్ల రాంచందర్, లావుద్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే21:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి ఐటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వయోజన ఓటు హక్కు, రక్షణ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి , యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, కారుపోతుల వెంకన్న, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, బుషిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, మార్కెట్ డైరెక్టర్ సమీర్, తాండా సత్తయ్య,పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను, అన్నెపు నర్సింహా,గుండ రాములు,ఖలీల్, శేఖరా చారి,గడ్డం సోమనర్సయ్య, స్వామి రాయుడు,మున్నీరు, మెంట నాగేష్,అయాజ్,పురుగుల యాదగిరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఐ,టీ ఆరాధ్యుడు" రాజీవ్ గాంధీ"

● రాజీవ్ సేవలు కొనియాడిన కాంగ్రెస్ నేతలు..

● ఘనంగా రాజీవ్ 34వ వర్ధంతి..



**తొలి అక్షరం/నెల్లికుదురు/మే 21:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కి ఆరాధ్యుడు రాజీవ్ గాంధీ అని కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మాజీ ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ రాజీవ్ సేవలను కొనియాడా రు.బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం,స్థానిక విశ్రాంతి భవనంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ మాట్లాడు తూ.,భారతదేశానికి టెక్నాలజీ తెచ్చిన గొప్ప సంస్కరణలు తెచ్చి దేశం నేడు అభివృద్ధి చెందే విధంగా పునాది వేసిన రాజీవ్ గాంధీ మరణం భారతదేశానికి చాలానష్టమని యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు మహిళలకు చట్టసభల్లో స్థానం 72, 73 రాజ్యాంగ సవరణ ప్రపంచ దేశాలలో భారతదేశం యొక్క ప్రతిష్టను పెంచడం గిట్టక తీవ్రవాదులు ఆ మహా నాయకుని పొట్టన పెట్టుకున్నారని హింసను నమ్ముకొని ఎల్టిటి ఈ తీవ్రవాదులు సాధించింది ఏమీ లేదని హింస నమ్ముకున్న వాళ్లు ఆ హింసకే బలైపోయినారు భారత దేశ ప్రపంచం మెచ్చే గొప్ప నాయకున్ని అన్యాయంగా పొట్టను పెట్టుకున్న తీవ్రవాదులు చివరకు కుక్క సావు చచ్చినారన్నారు. స్వర్గీయ మాజీ ప్రధానులు నెహ్రూ ఇందిరా గాంధీరాజీవ్ గాంధీ ఆశయాలను నేడు నెరవేర్చ డానికి సిద్ధమై ఉన్న శ్రీ రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడా నికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు కృషి చెయ్యాలని పిలుపు నిచ్చారు. భారతదేశ అభివృద్ధి రాజీవ్ గాంధీకి నిజమైన నివాలన్నారు. పులి వెంకన్న ఏఎంసి డైరెక్టర్ భాస్కర్ నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్. కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు. బండిగుట్టయ్య. లింగ నాయక్ రమేష్. మంగీ లాల్ రాజేందర్.హనుమంతు ప్రకాష్ యాకన్న మాజీ పాల్గొన్నారు

# విత్తన వ్యాపారులకు అవగాహన సదస్సు





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 21:** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,అధ్యక్షతన, జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయ నిర్మల ఆధ్వర్యంలో విత్తన వ్యాపారులకు అవగాహన సదస్సు మహబూబాబాద్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సదస్సులో విత్తన చట్టాలు మరియు నిబంధనలపై విత్తన వ్యాపారులకు అవగాహన కల్పించడం జరిగింది.జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయ నిర్మల, ఎ.ఓ. టెక్నికల్ శ్రీ జి. విజ్ఞాన్ గార్లు విత్తన చట్టాలు, నియమాలు మరియు వ్యాపారులు పాటించవలసిన మార్గదర్శకాలను వివరించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,పోలీసు శాఖ, వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖలతో కూడిన విత్తన టాస్క్‌ఫోర్స్ బృందాల ఏర్పాటును ప్రతిపాదించారు. "చట్టాన్ని ఉల్లంఘించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. అందుకే సీజన్ ప్రారంభానికి ముందు ఈ అవగాహన సదస్సు నిర్వహించాము. విత్తన వ్యాపారులు అన్ని నియమాలను కచ్చితంగా పాటించాలి" అని ఆయన స్పష్టం చేశారు. నిల్వ మరియు విక్రయ కేంద్రాలలో రెగ్యులర్ తనిఖీలు నిర్వహించబడతాయని కూడా ఆయన తెలిపారు. ప్రభుత్వం నకిలీ విత్తనాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించవద్దని కఠిన ఆదేశాలు జారీ చేసింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం కోసం అందరూ కఠినంగా కృషి చేయాలి.నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, ఇది ఆమోదయోగ్యం కాదు. విత్తన వ్యాపారులు నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి మరియు రైతులకు నమ్మకమైన విత్తనాలను మాత్రమే అందించాలి. జిల్లాలో విత్తనాల నాణ్యతను నిర్ధారించడానికి టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తాయి. చట్టవిరుద్ధ కార్యకలాపాలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోబడతాయి" అని హెచ్చరించారు. (రెవెన్యూ) గత సీజన్‌లో జరిగిన ఉల్లంఘనల గురించి వివరిస్తూ, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వ్యాపారులను హెచ్చరించారు. "చాలా మంది రైతులు నకిలీ విత్తనాల గురించి ఫిర్యాదు చేస్తూ మా కార్యాలయాన్ని సంప్రదించారు. ఇటువంటి సంఘటనలు ఇకపై జరగకూడదు. అందరం రైతుల శ్రేయస్సు కోసం కృషి చేయాలి" అని ఆయన అన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయ నిర్మల గారు వ్యాపారులు నిర్వహించవలసిన కార్యకలాపాలు, నిర్వహించాల్సిన రికార్డుల గురించి వివరించారు. ఎ.ఓ. టెక్నికల్ శ్రీ జి. విజ్ఞాన్ గారు 1966 విత్తన చట్టం, 1983 విత్తన నియంత్రణ ఉత్తర్వు మరియు 1971 విత్తన నియమాలను వివరంగా వివరించారు.మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, పీడీ యాక్ట్ గత సంవత్సరం వివిధ విత్తన చట్టాల కింద నమోదైన కేసుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అండ్ సీరికల్చర్ అధికారి మరియన్న,డీసీఓ వెంకటేశ్వర్లు,డీఎం మార్క్‌ఫెడ్,శ్యామ్, మహబూబాబాద్ ఏడీఏలు విజయ్ చంద్ర,ఎ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ కార్యాలయం ఏడీఏ, మహబూబాబాద్ మండలాల మాండల వ్యవసాయ అధికారులు, మహబూబాబాద్ విత్తన వ్యాపారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో పిల్లలందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలి

● రాష్ట్రీయ బాల స్వస్తి కార్యక్రమం కింద అంగన్వాడీ సెంటర్లలోని పిల్లలందరికీ కంటి పరీక్షలను నిర్వహించాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 21:** బుధవారం రాష్ట్రీయ పాల స్వస్తి కార్యక్రమం కింద పని చేస్తున్న సిబ్బందితో జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల్ న్యూట్రిషన్ తో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి సరియైన చికిత్స మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.అనీమియా ముక్త భారత్ కార్యక్రమంలో ఎంతమంది పిల్లలు సివియర్ ఎనీమియా, మోడరేట్ ఎనీమియా, మైల్డ్ ఎనీమియా, గుర్తించి వారికి ఐరన్ మరియు ఫోలిక్ ఆసిడ్ మాత్రలను ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమము కింద ఆర్ బి ఎస్ కే టీములు ట్రైబల్ వెల్ఫేరు, పాఠశాలలు కస్తూర్బా పాఠశాలలు, మిగతా పాఠశాలలో సందర్శనలో గుర్తించిన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లైన్ లిస్టు, సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ దగ్గర, వైద్య ఆరోగ్యశాఖ అధికారి దగ్గర మరియు ఆర్బీఎస్కె టీమ్ల వద్ద ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్,డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, డాక్టర్ కుమార్, డాక్టర్ శివరాం తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాలో 15 మందికి ఉపాధి అవకాశాలు

● జిల్లా ఉపాధి అధికారి రజిత



**తొలి అక్షరం/ మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 21:** బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఉపాధి శాఖ ఆధ్వర్యంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులలో నిర్వహించిన జాబ్ మేళాలో 21 మంది అభ్యర్థులు పాల్గొనగా15 మంది ఎంపికయ్యారని జిల్లా ఉపాధి శాఖ అధికారి రజిత తెలిపారు.ఈ సందర్భంగా అధికారి ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఇలాంటి అవకాశాల్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ జాబ్ మేళాలో కార్యాలయ సిబ్బంది, శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## హత్య కేసును చేదించిన ఎసిపి సిహెచ్ రంగస్వామి, ఆయన బృందానికి అభినందనలు

● అభినందించిన డిజిపి జితేందర్

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 21:** కడ్తాల్ పోలీస్ స్టేషన్ కేసును పరిష్కరించడంలో ఏసీపీ సిహెచ్ రంగస్వామి, మరియు ఆయన బృందం చేసిన కృషిని డీజీపీ జితేందర్ ఐపీఎస్ అభినందించారు.కడ్తాల్ పోలీస్ స్టేషన్ ( క్రైమ్. నం. 130/24)లో సెక్షన్ 302, 202, 364, 120బి ఐపీసీ, మరియు ఎస్సీ / ఎస్టి చట్టంలోని 3(2)(వి) కింద నమోదైన దారుణ హత్య కేసును గుర్తించి పరిష్కరించడంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు ఎన్. సిహెచ్ .రంగస్వామి, ఏసీపీ షాద్‌నగర్, అప్పటి సీఐ శివ ప్రసాద్, ఎస్సై వర ప్రసాద్, మరియు హెూంగార్డ్ పాండు నేతృత్వంలోని బృందాన్ని డీజీపీ జితేందర్ ఐపీఎస్ ఈరోజు అభినందించారు. ఈ బృందం యొక్క అంకితభావం, వృత్తి నైపుణ్యం మరియు న్యాయం పట్ల నిబద్ధత ప్రశంసనీయం. దర్యాప్తు పురోగతి మరియు ఫలితం పట్ల డీజీపీ జితేందర్ సంతృప్తి వ్యక్తం చేశారు.






## నూతన తహసిల్దార్ రమేష్ బాబును కలిసిన బిజెపి నాయకులు

**తొలి అక్షరం/నర్సింహులపేట, మే.21:** నరసింహుల పేట మండల తహసిల్దారుగా నూతన బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ రమేష్ బాబును బిజెపి మండల అధ్యక్షులు సురబోయిన సతీష్ యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు సురబోయిన సతీష్ యాదవ్ తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు గండి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు యాకయ్య, మండల ఉపాధ్యక్షులు నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జేడీ లక్ష్మీనారాయణ స్వాగతం పలికిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)

- సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు



**తొలి అక్షరం/రామన్నపేట మే 21:** మాతృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమానికి హాజరైన రామన్నపేట మండలానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేడీ లక్ష్మీనారాయణకి బొకే ఇచ్చి స్వాగతం పలికినారు యువత లక్ష్మీనారాయణ సలహాలు సూచనలు పాటించి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందాలని తెలిపినారు రక్తదానం పదిమంది ప్రాణాలు కాపాడుతుందని తెలిపినారు

## రాజీవ్ సేవలు మరువలేనివి..

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి..




**తొలి అక్షరం/నెల్లికుదురు/మే 21:** దేశానికి ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ కి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరవలేనివని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి రాజీవ్ సేవలను కొనియాడారు.బుధవారం స్థానిక విశ్రాంతి భవనంలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో యాదవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,యువతకు ఐటీ రంగంలో ఉపాధి కల్పించడంలో అని రాజీవ్ పాత్ర కీలకమైనదని 18 సంవత్సరంలో ఓటు హక్కు కల్పించి, మహిళలకు చట్టసభలో స్థానం72,73 వ రాజ్యాంగ సవరణలు ప్రపంచ దేశాలలో భారత ప్రతిష్టను పెంచడంలో రాజీవ్ సేవలు మరువలేనివన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్.నెల్లికుదురు టౌన్ అధ్యక్షులు రత్నాపురపు యాకయ్య.నాయకులు పట్నం శెట్టి నాగరాజు.వలబోజు వెంకటేశ్వర్లు.కొమురెల్లి యాదవ్,చట్ల యాకయ్య,దండేపల్లి సైదులు,మట్టా యాకూబ్ రెడ్డి,భాస్కర్ శ్రీను, పాల్గొన్నారు.

## పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా షెడ్యుల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎం నరసింహమూర్తి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 21:** 2024- 25 సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో చదువుతున్న ఎస్సీ /ఎస్టీ/ బీసీ/ ఓసి/ఈ బి సి విద్యార్థులు పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఆఖరి తేదీ 31. 05.2025 ఉన్నందున www.telanganaepass.cgg.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోగలరని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## విద్యుత్ షాక్‌తో మరణించిన ఇస్లావత్ నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 21:** బయ్యారం మండలం కోడిపుంజుల తండా గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో నవ వరుడు ఇస్లావత్ నరేష్ తన రిసెప్షన్ ఏర్పాట్లను పూర్తి చేసుకున్న సమయంలో నీళ్ల కొరకు మోటార్ పంపు ఆన్ చేస్తుండగా విద్యుదా ఘాతానికి గురియాయి అక్కడికక్కడే మృతి చెందాడు. పెళ్ళికొడుకు మరణ వార్త తెలుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తీవ్ర దిగ్భ్రాంతులకు గురైనారు. మంగళవారం ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడం వలన బుధవారం కోడిపుంజుల తండాలో బాధితుల కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదం జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి పరిస్థితుల్లో అయినా తమ కుటుంబానికి అండగా ఉంటానని తనకు రావలసిన కరెంట్ ఇన్సూరెన్స్ సంబంధించిన డబ్బులను దగ్గరుండి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారి చిత్రపటానికి నివాళులర్పించారు. వారితో పాటు సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఉన్నారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల కాలంలో విద్యుత్ షాక్ గురై మరణించిన ఇస్లావత్ లచ్చిరాం కుటుంబాన్ని పరామర్శించి వారి పిల్లల చదువుల మరియు వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే వారి పిల్లల పై చదువుల కొరకు ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్, ఏకలవ్య గురుకుల పాఠశాలలో సీట్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మీకు ఎలాంటి అవసరం ఉన్న సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కలవా లని సూచించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్, రాసమల్ల నాగేశ్వరరావు, ఆ గ్రామ నాయకులు బానోత్ శ్రీకాంత్, ధరవత్ శంకర్,ధరవత్ రాజు, ధరవత్ వెంకన్న పాల్గొన్నారు..



# భగవద్గీతలో స్వర్ణ పతకం సాధించిన కొల్లి సుధ వాణి



- ఆధ్యాత్మిక రంగంలో అపూర్వ విజయం
- అందం నుంచి ఆధ్యాత్మికం దాకా
- కళా పోటీలలో విజయాలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,మే21:** ఒక మహిళ గత 20 సంవత్సరాలుగా బ్యూటీ పార్లర్ నిర్వహిస్తూనే, వివిధ రంగాల్లో తన ప్రతిభను చాటుకున్నారు.ఆమె ఖమ్మం జిల్లాకు చెందినకొల్లి సుధ వాణి భగవద్గీతలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి స్వర్ణ పతకం సాధించారు.ఆమె అసాధారణమైన జ్ఞానం,పట్టుదల,భక్తి ఈ ఘనతకు కారణమయ్యాయి.అందం నుంచి ఆధ్యాత్మికం దాకాఖమ్మం జిల్లాలో గత రెండు దశాబ్దాలుగా బ్యూటీ పార్లర్ నడుపుతూ ఎంతోమందికి అందాన్ని పంచిపెడుతున్న ఓ మహిళ, కేవలం వ్యాపారంలోనే కాకుండా పలు ఇతర రంగాల్లోనూ తన అసాధారణ ప్రతిభను నిరూపించుకున్నారు కొల్లి సుధ వాణి.వివిధ పోటీలలో విజేతగా నిలిచి, చివరికి భగవద్గీతలో స్వర్ణ పతకం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు.**కళా పోటీలలో విజయాలు:** ముగ్గుల పోటీలు: 2019లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 300 మంది పోటీదారుల మధ్య విజేతగా నిలిచి మొదటి బహుమతిని గెలుచుకున్నారు. **వంటల పోటీలు:** "మా ఊరి రుచులు" వారు 2020-2021 సంవత్సరంలో నిర్వహించిన వంటల పోటీలలో "చింత చిగురు చేపల వేపుడు" వండి మొదటి బహుమతిని సొంతం చేసుకున్నారు. **అలోవెరా (కలబంద) పచ్చడితో అదుర్స్:** 2024లో ఈటీవీ రాజు ఆధ్వర్యంలో జరిగిన పోటీలో 207 మందిలో ఆమె చేసిన అలోవెరా పచ్చడికి మొదటి బహుమతి లభించింది.ఆధ్యాత్మిక రంగంలో అపూర్వ విజయం2024 సంవత్సరంలో మైసూర్ దత్త ఆశ్రమం సచిదానంద స్వామి దత్త పీఠంలో జరిగిన భగవద్గీత పోటీలలో ఆమె సాధించిన విజయం విశేషం. ఈ పోటీలో 1300 మంది పోటీదారుల మధ్య భగవద్గీత లోని 700 శ్లోకాలను అనర్గళంగా వల్లె వేయడమే కాకుండా, అడిగిన ప్రతి సందేహానికి చక్కటి సమాధానాలు చెప్పి స్వర్ణ పతకం సాధించారు.బ్యూటీ పార్లర్ యజమానిగా, కళాకారిణిగా, వంట నిపుణురాలిగా, చివరగా భగవద్గీతలో పండితురాలిగా ఆమె సాధించిన విజయాలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకం.



# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 21:** మే 22 నుండి 29 వరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 14 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ



సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# డిజిటల్ విప్లవ పితామహుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ

- కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,మే21:** భారతదేశాన్ని డిజిటల్ టెక్నాలజీ వైపు మళ్ళించి కంప్యూటర్ టెలికాం రంగాలలో విప్లవాత్మకమైన మార్పు తీసుకుని వచ్చిన భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిరస్మరణీయుడు అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు అబ్దుల్ రహీం ఆద్వర్యంలో జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో అన్నదానం కార్యక్రమంలోను, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ ల ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వేరు వేరు గా నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ తాను ప్రధానమంత్రిని కావాలనీ ఎన్నడూ అనుకోలేదనీ, తనకు రాజకీయాలపై ఆసక్తి లేదని చెప్పి,



తనకు అత్యంత ఇష్టమైన విమానం పైలట్‌గా ట్రైనింగ్ తీసుకుని, ఇండియన్ ఎయిర్ లైన్స్, ఎయిర్ ఇండియా లాంటి సంస్థలకు సంబంధించిన విమానాల్లో పైలట్ గా విధులు నిర్వహించారని అన్నారు.రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ 1984లో హత్య చేయబడిన తరువాత, దేశ ప్రజలందరూ శోకసంద్రంలో మునిగి ఉన్న అత్యవసర సమయంలో, దేశాన్ని సరియైన దిశలో నడపడం కోసం దేశప్రజలందరి కోరిక మేరకు అత్యంత చిన్న వయసులో రాజీవ్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని చకిలం రాజేశ్వర రావు అన్నారు.ప్రధానమంత్రిగా భారతదేశ ఆధునీకీకరణ వైపు దృష్టి సారించి కంప్యూటర్, టెలికాం రంగాలలో విప్లవాత్మక మార్పులు చేసి డిజిటల్ విప్లవాన్ని సృష్టించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.అంతే కాకుండా స్థానిక సంస్థలకు అధికారం ఇచ్చి, నిధులను నేరుగా గ్రామ పంచాయితీల కే బదిలీ చేసి, గ్రామ స్వరాజ్యాన్ని అందించి, స్థానిక సంస్థలను బలోపేతం చేసిన ఘనత రాజీవ్గాంధీ కే దక్కుతుంది అని చకిలం రాజేశ్వర రావు అన్నారు.యువత బాధ్యతాయుతంగా మెలగాలని, కొత్త యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే సదుద్దేశంతో 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా స్వర్గీయ రాజీవ్ గాంధీ కే చెందుతుంది అని చకిలం అన్నారు.దురదృష్టవశాత్తు 1991 లో తమిళనాడులోని శ్రీపెరుంబుదూర్ లో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం తీవ్రవాదులు జరిపిన ఆత్మాహుతి మానవ బాంబు దాడిలో రాజీవ్ గాంధీ హత్యకు గురవడం దేశాన్ని శోక సముద్రంలో ముంచేసింది అని ఆయన అన్నారు.రాజీవ్ గాంధీ నిస్వార్ధంగా ఈ దేశానికి చేసిన సేవలకు గాను భారతరత్న అవార్డు ప్రదానం చేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, రాజీవ్ గాంధీ చూపిన బాటలో నడుస్తూ, ఆయన ఆశయం సాధనకోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని చకిలం అన్నారు. కార్యకర్తలంతా ఐక్యంగా పని చేసి ఈ దేశానికి రాహూల్ గాంధీ ని ప్రధాని చేయాలని, అపుడే రాజీవ్ గాందీ కి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని చకిలం రాజేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాజా మాజీ వార్డు సభ్యులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ, సేవాదళ్,వాణిజ్య సెల్,ఐఎన్టియుసి తదితర అనుబంధం సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బహిర్గతం చేయరాని విషయాలపై వ్యాఖ్యలా?

దేశ సార్వభౌమాధికార విషయంలో ఏ పార్టీ అయినా ఒక్కటిగా ఉండాల్సిందే. అంతర్జాతీయ విషయాల్లో ఏకముఖంగా సాగాలి. ఇటీవలి పాక్‌తో కాల్పుల ఘటనకు సంబంధించి అందరూ ఒక్కతాటిపైనే ఉన్నట్లు కనిపించినా మెల్లగా స్వరం మారుస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీరు అనుమానాస్పదంగా ఉంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వ్యాఖ్యలు రక్షణ దళాల సమర్థతను శంకించేలా ఉన్నాయి. నిజానికి పహల్గామ్ దాడి తరవాత కూడా పిచ్చికూతలు కూసిన వారి వ్యాఖ్యలను పాకిస్థాన్ రికార్డు చేసి, వాటిని ప్రపంచ దేశాల ముందుంచింది. పహల్గామ్ దాడి విషయంలో హిందువువేనా అని నిర్ధారించుకుని కాల్పులు జరిపారు. దీనిపై కొందరు నేతలు అవాకులు చవాకులు పేలారు. అదంతా ఉత్తిదేనని, అలాంటిదేమీ జరగేలదని కొందరు అన్నారు. ఇప్పుడేమో ఖర్గే, అసలది యుద్ధమే కాదు..చిన్న యుద్ధమే అంటూ దీరాలు తీస్తున్నారు. రాహుల్ మాత్రం మనవి ఎన్ని విమానాలు కూలాయని ఆరా తీస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలు. అనుమానాలు ఉంటే రక్షణశాఖ అధికారులను కలిసి తెలుసుకోవచ్చు. అలాగే తెలుసుకున్న సమాచారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కాపాడుకోవాలి. తాజాగా జరిగిన భారత్–పాకిస్తాన్ ఘర్షణలతో అర్ధాంతరంగా రెండు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకోవడం వెనక కారణాలు చెప్పాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ తదితర పార్టీల తీరు కేవలం పాక్‌కు మాత్రమే అనుకులంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ఇది చిన్నపాటి యుద్ధమేనని, కాల్పులు ఎందుకు ఇరమించారని నిలదీస్తున్నారు. మనవి ఎన్ని విమానాలు కూలాయని రాహుల్ అంటున్నారు. శశిథరూర్‌ను విదేశీశాకు వెళ్లే బృందందలో ఎంపిక చేస్తే తట్టుకోవడం లేదు. గతంలో ఐక్యరాజ్యసమితిలో పనిచేసిన



అనుభవం థరూర్‌కు ఉంది. ఇకపోతే అమెరికా తీరు కూడా అనుమానాస్పదంగా ఉంది. పాక్, భారత్ ఘర్షణలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా తామే రెండు దేశాలను ఒప్పించి, కాల్పుల విరమణకు దోహదం చేశామని చెప్పుకోవడం ..తరవాత నా ప్రమేయం లేదనడం వంటివన్నీ చూస్తున్నాం. అయితే ఇందులో అమెరికా ప్రమేయం లేదని భారత్ పదేపదే స్పష్టం చేస్తూ రావడం గమనిస్తే తెరవెనుక చీకటి రహస్యాలు దాగి ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. ముందురోజు కూడా ఈ ఘర్షణ విషయంలో జోక్యం చేసుకోనని చెబుతూ వచ్చిన అమెరికా అంత అకస్మాత్తుగా ఎందుకు కాల్పుల విరమణ జరపాలని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చిందన్నది కూడా ముఖ్యమే. ఇజ్రాయిల్‌ను, రష్యాను ఇలాంటి సందర్భాల్లో ఒత్తిడి చేయలేక పోయింది. తన మాట వినకపోతే వాణిజ్య సంబంధాలు నిలిపివేస్తామని బెదిరించడంతో రెండు



దేశాలు దారికి వచ్చాయని స్వయంగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ఇదే సమయంలో పాకిస్తాన్ అణుస్థావరం అని చెబుతున్న కిరానా హిల్స్ వద్ద భారత్ వైమానిక దళం క్షిపణులు ప్రయోగించడంతో అణుధార్మికత లీకేజీ జరగడంతో అమెరికా రంగంలోకి దిగి ఒత్తిడి తెచ్చిందనే ప్రచారం కూడా జరుగుతోంది.అయితే, అక్కడ అణుస్థావరం ఉన్నట్లు తమకు తెలియదని, ఆ ప్రాంతంలో అసలు తాము క్షిపణులనే ప్రయోగించలేదని భారత వైమానిక దళాధికారి స్పష్టం చేశారు. కిరానా హిల్స్ లో ఎలాంటి లీకేజీ జరగలేదని 'ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఎమ్జ్ంగ÷న్సీచెబుతోంది. అసలు కిరానా హిల్స్‌పై వస్తున్న వార్తలపై పాకిస్తాన్ ఎందుకు మౌనం పాటిస్తోంది? దాయాది దేశం కిరానా హిల్స్ విషయంలో ఏమైనా దాచిపెడుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగించ డానికి సిద్ధమవుతుండగా, కట్టడి చేసేందుకు భారత్ క్షిపణి ప్రయోగించిందనే కథనాలు కూడా వెలువడ్డాయి. అణుదాడుల గురించి దాయాది దేశం నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తాజాగా తేల్చి చెప్పారు. బరోవైపు పాక్ అణుదాడి హెచ్చరికలను ప్రధాని మోడీ కూడా కొట్టిపారేశారు. ఇలాంటి హెచ్చరికలతో భారత్‌ను బెదరించలేదరని అన్నారు. కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వస్త్రాల స్థావరం ఉందని, రెండు దేశాల ఘర్షణ ఆ ప్రాంతానికి ఎక్కడ విస్తరిస్తుందో అన్నభయంతోనే కాల్పుల విరమణ జరిగే విధంగా రెండు దేశాలకు అమెరికా నచ్చచెప్పే ప్రయత్నం చేసిందని భావించాల్సి వస్తుంది. ఆ ప్రయత్నం కూడా రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల మాదిరిగా సుదీర్ఘంగా చర్చలతో కాలయాపన చేయకుండా తక్షణమే అమలులోకి వచ్చే విధంగా ప్రయత్నం జరిగిన్నట్లు స్పష్టం అవుతుంది. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో ఈ ఘర్షణలతో జరిగిన దాడులు, నష్టాల వివరాల గురించి పలువురు ఎంపిలు ప్రశ్నించగా 'జాతీయ భద్రత' దృష్ట్యా అటువంటి వివరాలు వెల్లడించ లేమని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొనడం గమనార్హం. ఏదేమైనా ఇటీవల చోటు చేసుకున్న భారత్ పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ప్రభుత్వ వాదనను విశ్వసించాల్సిందే. ఇందులో ఈకలు పీకాల్సిన పనిలేదు. గతంలో ఇందిర చేసిందే యుద్ధం.,.మోడీ యుద్ధం ఏమీ చేయలేదనడం కూడా సరికాదు. కాంగ్రెస్ నేతలు ఆచితూచి మాట్లాడితే మంచిది. దేశం ముందు అంతా సమానమే. మన భద్రత, సార్వభౌమాధికారం కూడా ముఖ్యమే. ఇలాంటి సమయంలో అనవసర వ్యాఖ్యలు చేసి ప్రపంచం ముందు మనలను మనం చులకన చేసుకోరాదు. ఈ విషయంలో ఖర్గే , రాహుల్ తదితరులు సంయమనం పాటించాలి. అతిగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఉప్పందించే ప్రయత్నం చేయరాదు.

---

# కిరానా హిల్స్ అణుస్థావరమా...





- లేక అమెరికా అణ్వాయుధ నిల్వలా
- ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న అనుమనాలు

**న్యూఢిల్లీ,మే21:** పాకిస్థాన్ సర్గోదా జిల్లాలోని కిరానా హిల్స్‌లో అణు దాడులకు ఉపయోగించే టాక్టికల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌లను ఉంచినట్లు వెలువడిన కథనాల పట్లనే మొత్తం ప్రపంచం నేడు దృష్టి సారిస్తోంది. ఇంతకూ ఇవి పాక్‌కు చెందినవా లేక, అమెరికా ఇక్కడ దాచిందా అన్న ప్రశ్న వస్తోంది. అంతర్జాతీయ సమాజం కూడా దీనిపై అనుమానాలు వ్యక్తం చే÷–తోంది. కిరానాహిల్స్ సమీపంలో అణుస్థావరాలపై భారత్ వైమానిక దాడుల తరవాతనే హఠాత్తుగా పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ట్రంప్ కూడా దీనిని సమర్థించారు. అందుకే ఇప్పుడు పాక్, అమెరికాల తీరుపై అనుమానాలు వస్తున్నాయి. పాక్‌కు అనుకూలంగా అమెరికా మాట్లాడడం కూడా అనుమానాలు కలిగిస్తున్నాయి. ఎందుకంటే కిరానాహిల్స్‌కు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోనే ముసఫ్ ఎయిర్ బేస్ ఉంది. భారత్ దాడి చేసిన 11 ఎయిర్ బేస్‌లలో ఇది ఒకటి. ఇక్కడి నుంచి కిరానా హిల్స్‌కు కనెక్షన్ ఉందని అంటున్నారు. దీంతో ఇక్కడే వార్‌హెడ్లకు నష్టం జరిగి రేడియో యాక్టివ్ రిలీజ్ అయ్యి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడు తున్నాయి. ఇక్కడే భారీ విధ్వంసం సృష్టించే అణు దాడులు చేసే స్ట్రాటజిక్ న్యూక్లియర్ వార్‌హెడ్లను పాక్ నిల్వచేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెలవరించింది. ఈ నేపథ్యంలో ఇక్కడ అణుధార్మికత వెలువడి ఉండవచ్చన్నది ఆ కథనాల సారాంశం. అమెరికాకు చెందిన సిఐఎ మాజీ అధికారి డెరెక్ గ్రాస్మన్ కూడా ఈ వాదనను బలపర్చారు. ఇదే సందర్భంలో పాకిస్తాన్‌లోని ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసిన తర్వాత అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీకి చెందిన న్యూక్లియర్ ఎమర్జెన్సీ సపోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ బి350 ఎంఎంఎస్ పాక్ గగనతలంలోకి వచ్చినట్లు పలు అంతర్జాతీయ వార్తా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ విమానం ద్వారా రేడియోధార్మిక యాక్టివిటీని అంచనా వేస్తారు. అణు కర్మాగార ప్రమాదాల తర్వాత రేడియేషన్ లీక్‌లను పర్యవేక్షించడం, రేడియో లాజికల్ సంఘటనల సమయంలో అత్యవసర సేవలకు ఈ విమానాన్ని మోహరిస్తారు. ఈ పరిణామాలు అన్నింటిని లోతుగా విశ్లేషణ జరిపితే భారత్‌పై అణ్వస్త్రాలను ఉపయోగించే ప్రయత్నం పాకిస్తాన్ చేసిన దాఖలాలు కనిపించకపోయినా కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వాయుధ స్థావరం నెలకొన్నట్లు మాత్రం స్పష్టం అవుతుంది. అయితే, అమెరికా ఆదుర్దాగా ఈ విషయంలో స్పందించడం బట్టి చూస్తుంటే ఈ స్థావరం పాకిస్థాన్‌కు చెందింది కాకపోవచ్చని, అమెరికాకు సంబంధించినది కావచ్చనే అనుమానాలు బలంగా వ్యాపిస్తున్నాయి. కిరానా హిల్స్‌కు సంబంధించిన చిత్రాలను గూగుల్‌లో వెడల్పుగా చేసి చూస్తుంటే అక్కడ భూగర్భంలో భారీ స్థావరాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఒక చిత్రంలో 2019 అక్టోబర్‌లో పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని అటువంటి అణు బంకర్లలో ఒకదానిలోకి ఏదో ఒకటి తీసుకువెళుతున్న దృశ్యం కనిపిస్తుంది. సుమారు 150 విశాలమైన బంకర్లు ఉన్నట్లు, ఒకొక్క బంకర్ ద్వారమే 120 మీటర్ల వరకు ఉన్నట్లు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఆ బంకర్లు బలమైన లోహాలతో తయారు చేసి ఉండవచ్చని, వాటిని ఇసుకతో కప్పి, చెట్లు వచ్చే విధంగా చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచంలో బహుశా మరెక్కడా ఇంతటి భారీ బంకర్లు, విశాలమైన ప్రాంగణాలలో సైనికులకు లేకపోవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. అంతటి భారీ బంకర్లను నిర్మించే సామర్థ్యం, ఆర్థికంగా వెసులుబాటు పాకిస్తాన్‌కు ఉండే అవకాశం లేదని, అమెరికా స్వయంగా తన సైనిక ప్రయోజనాలకోసం నిర్మించుకొని ఉండవచ్చనే అనుమానాలు కూడా ఈ సందర్భంగా కలుగుతున్నాయి. పైగా, వ్యూహాత్మకంగా కిరానా హిల్స్ భౌగోళిక ప్రాంతం నెలకొన్న ప్రాధాన్యత కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలో అమెరికా తర్వాత అతి పెద్ద సైన్యం కలిగిన రష్యా, చైనా దేశాలు ఇక్కడకు సమీపంలో ఉన్నాయి. ఇక్కడి నుండి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలపై క్షిపణులు, అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు సౌలభ్యంగా ఉంటుంది. ముఖ్యంగా ప్లూటోనియం డర్టీ బాంబులను ఉపయోగించి మొత్తం భారతదేశపు సామర్థ్యంపై రేడియేషన్ ప్రభావం కలిగించే అవకాశం ఉంటుంది. అంటే సగానికి పైగా ప్రపంచంపై సైనికంగా ఆధిపత్యం వహించేందుకు వ్యూహాత్మకంగా అనుకూలంగా ఉండే ప్రాంతంగా రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు.మరోవంక, తమ దేశ అణ్వస్త్రాలపై భారత్ దాడి చేసిందని ఒప్పుకుంటే అంతర్జాతీయ వేదికపై తమ పరువు పోతుందన్న ఆలోచనలో దాయాది దేశం ఉన్నట్లు నిపుణులు అంటున్నారు. అంతేకాదు, ఈ అంశంపై దేశ ప్రజలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తుందని పాకిస్తాన్ భయపడి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే, న్యూక్లియర్ వార్‌హెడ్స్ కూడా రక్షించుకోలేనంత శక్తిహీనంగా పాలకులు తయారయ్యారని స్వదేశంలోనే ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. దానితో కిరానా హిల్స్‌లో వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి తెలియకుండా దాచిపెడుతున్నట్లు తెలుస్తోంది. అందుకనే కిరానా హిల్స్‌లో అణ్వస్త్రాలు ఉన్నాయనే కథనాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఈ కథనాలపై పాకిస్తాన్‌తో పాటు అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు సహితం మౌనం వహిస్తూ ఉండటం గమనార్హం. భారత్ కేవలం పాకిస్తాన్ అణ్వస్త్రాలు ప్రయోగించే ప్రయత్నం చేయలేదని మాత్రమే చెప్పింది గాని, అక్కడ అటువంటి ఆయుధాలు లేవని మాత్రం చెప్పడం లేదు. పైగా ఈ పరిణామాలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఆ దేశంలోని అణ్వస్త్రాలను ఐఎఇఎ పర్యవేక్షణ కిందకు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి నిలయంగా ఉన్న దేశంలో అణ్వస్త్రాలు ప్రపంచ శాంతికి ప్రమాదకారి కాగలవని ఆయన హెచ్చరించారు. కానీ, ఆయన వ్యక్తం చేసిన ఆందోళనలపై పాకిస్తాన్ సైతం స్పందించే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయమై ఇప్పటి వరకు తాము అణ్వస్త్రం గల దేశం అంటూ భారత్‌ను బెదిరిస్తూ వస్తున్న పాకిస్తాన్ తాజా ఘటనలతో వాటిని నేలమట్టం చేయగల సామర్థ్యం భారత్‌కు ఉందనే సంకేతం ఇచ్చినట్లయింది. పాకిస్తాన్‌కు అణుదాడి ఆలోచన వచ్చే లోపే ఆ స్థావరాలను నామరూపాల్లేకుండా చేస్తామన్న సంకేతాలను భారత్ ఇచ్చినట్టు కావడంతో భారత్ చేసిన ఈ హెచ్చరికను పాకిస్తాన్ బహిరంగంగా ఒప్పుకోలేక మౌనం పాటిస్తుందా? అనే అనుమానం కూడా కలుగుతోంది.

---

# ఉత్తరాది నీటి యుద్ధాలు ఆపండి



పంజాబ్, హర్యానా రాష్ట్రాల మధ్య దశాబ్దాల నాటి నీటి వాటాల వివాదం మళ్లీ భగ్గుమంటోంది. తమ వాటానుంచి ఒక్క నీటి చుక్కయినా పొరుగు రాష్ట్రం హర్యానాకు ఇచ్చేది లేదని పంజాబ్‌లోని ఆప్ నేతృత్వంలోని భగవంత్ మాన్‌సింగ్ ప్రభుత్వం భీష్మించుకుంది. ఈ మేరకు ఇటీవల అసెంబ్లీలో కూడా తీర్మానం చేసింది. నీటి వాటా హక్కులను కాజేయడానికి బిజెపి కేంద్రం వత్తాసుతో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు (బిబిఎంబి) ద్వారా తన హర్యానా ప్రభుత్వంతో ప్రయత్నిస్తోందని పంజాబ్ నీటి వనరుల మంత్రి బరీందర్ కుమాల్ గోయల్ ఆరోపించారు. గత మూడు సంవత్సరాలుగా పంజాబ్‌లోని అరవై శాతం పొలాలు భాక్రా కెనాల్ నుంచి సాగు నీటిని పొందుతున్నాయని, అందువల్ల అదనంగా ఏ రాష్ట్రానికీ నీటిని కేటాయించడానికి అవకాశం లేదని తీర్మానం పేర్కొంది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ దీనిపై అఖిల పక్షసమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు దీనికి సంఘీభావం ప్రకటించాయి. అయితే బిజెపి నేతలు గతంలో హర్యానా అదనపు నీటిని పొందగలిగిందని, దీనివల్ల ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించవచ్చని వాదిస్తున్నారు. దీనికి సమాంతరంగా హర్యానా ప్రభుత్వం కూడా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పంజాబ్ నుంచి అదనంగా నీటిని పొందడానికి ఏకగ్రీవంగా తీర్మానించింది. అదనంగా నీటిని విడుదల చేయడానికి పంజాబ్ అంగీకరించిందని హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ చెబుతున్నారు.ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలని అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ అభ్యర్థించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు అదనపు నీటిని విడుదల చేస్తామని పంజాబ్ ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించినప్పటికీ నిప్పుతో చెలగాటమాడుతోందని విమర్శించారు. అయితే పంజాబ్ నీటిని విడుదల చేయబోమని పట్టుబట్టి కూర్చుంటే హర్యానాకు చెందిన ఎనిమిది జిల్లాలు తీవ్ర జలసంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు. శిర్సా, హిసార్, ఫతేబాద్, జింద్, కిథల్, కురుక్షేత్ర, చరి?దాద్రి, భివానీ జిల్లాలకు ప్రస్తుతం దాహార్తిని తీర్చడానికి తక్షణం 4931.90 కోట్ల లీటర్ల నీరు అవసరం కాగా, కేవలం 764.80 కోట్ల లీటర్ల నీరే అందుతోంది. భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు ( బిబిఎంబి) రిజర్వాయర్ల నుంచి ఎనిమిది రోజులపాటు రోజుకు 4500 క్యూసెక్కుల నీటిని హర్యానాకు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశించడంతో తాజాగా రెండు రాష్ట్రాల నీటి పంపకంపై ప్రతిష్టంభన ఏర్పడింది. శనివారం నాడు బిబిఎంబి సమావేశాన్ని పంజాబ్ బహిష్కరించింది. బిబిఎంబి జారీ చేసిన నోటీసుకు అసమ్మతి తెలియజేసింది. అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు ఈ విషయమై ఆలోచించేది లేదని కరాఖండీగా చెప్పింది. వార్షిక బిబిఎంబి నీటి కేటాయింపు సైకిల్ మే 21 నుంచి ప్రారంభం కానున్న తరుణంలో ఈ వివాదం నెలకొనడం గమనార్హం. పంజాబ్ అభ్యంతరాన్ని తోసిరాజంటూ హర్యానాకు కేంద్ర హెూం కార్యదర్శి గోవింద మోహన్ వత్తాసు పలకడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఏప్రిల్ 30న ఉభయ రాష్ట్రాల అధికారులు బిబిఎంబి సమావేశానికి హాజరయ్యారు. 8500 క్యూసెక్కుల నీటిని హర్యానాకు విడుదల చేయాలని బిబిఎంబి ఆదేశించింది. 1910 నాటికే సంకల్పించిన భాక్రానంగల్ నదీ ప్రాజెక్టు స్వాతంత్ర్యం వచ్చాక తొలినాళ్లలో రూపుదిద్దుకుంది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఈ ప్రాజెక్టును నిర్మింప చేశారు. సట్లజ్ నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టులో రెండు భాగాలున్నాయి. భాక్రా డ్యామ్ హిమాచల్‌ప్రదేశ్‌లో నిర్మాణం కాగా, పది కిలోమీటర్ల దిగువ ప్రవాహంలో పంజాబ్‌లో నంగల్ డ్యామ్ నిర్మించారు. పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌గా రాష్ట్రం విడిపోక ముందు భాక్రా నంగల్ ప్రాజెక్టు పంజాబ్ ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణలోనే ఉండేది. అయితే మూడు రాష్ట్రాల ప్రయోజనాలను నెరవేర్చడానికి వీలుగా 1966 లో భాక్రా మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటైంది. మళ్లీ 1976లో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డుగా పేరు మార్చుకుంది. అదనంగా మరికొన్ని ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలు ఈ బోర్డుకు అప్పగించబడ్డాయి. బియాస్ నదిపై బియాస్ సట్లజ్ లింక్ ప్రాజెక్టు (పాండో డ్యామ్), పాంగ్ డ్యామ్, ఈ రెండూ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలు బోర్డుకు దఖలు పడ్డాయి. ఇప్పుడు పంజాబ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలకు నీటి కేటాయింపులో భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డుదే కీలకమైన పాత్ర. అయినా పంజాబ్, హర్యానా నీటి వాటా విషయంలో బిజెపి ప్రభుత్వ పెత్తనం వివాదాలకు దారి తీస్తోంది.పంజాబ్‌ను నచ్చచెప్పడానికి బదులు ఆదేశించడం వివాదం మరింత ముదురుతోంది. కేంద్రంలోని బిజెపి, హర్యానాలోని బిజెపి ప్రభుత్వానికి అండగా నిలుస్తోంది. భాక్రా బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డును అడ్డం పెట్టుకుని పంజాబ్‌పై ఒత్తిడి తెస్తోంది. హర్యానా ఇప్పటికే తనకు కేటాయించిన 104% నీటిని వాడుకుందని, పంజాబ్ పేర్కొంది. అయితే అత్యంత అవసరమైన తాగునీటిని తమకు అందించకుండా పంజాబ్ అడ్డుకుంటోందని హర్యానా వాదిస్తోంది. పహల్గాం ఉగ్రదాడి మారణకాండకు పాక్ ప్రమేయం ఉందని ప్రతీకారంగా పాకిస్తాన్‌తో సింధునదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకోవడమే కాక, అన్ని విధాలా పాక్‌ను టార్గెట్ చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో అంతర్గతంగా నీటి వాటాల పంపకంలో వివాదాలు మరింత తీవ్రం కావడం మంచిది కాదు. అలాగే ఇందులో రాజకీయాలు ప్రేరేపించి రాష్ట్రాల మధ్య అగ్గిరాజేయడం క్షేమం కాదు. దేశంలో భాగస్వాములంతా చేతులు కలిపి తమ విభేదాలను పరిష్కరించుకోవలసిన బాధ్యత ఉంది.



# 1990-1991 ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**• ఫరూక్ నగర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 21:** స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం, స్నేహం అనే పదంలో ఎంతో ప్రేమ, ఆప్యాయత, కలగలుస్తే దానికి నిదర్శనం స్నేహం. ఏ విషయాలు అయినా మనసు విప్పి మాట్లాడేది ఒక్క స్నేహితుడితోనే, మంచి చేడు ఏదైనా సరే పంచుకునేది ఒక్క స్నేహితుడితోనే అలాంటి స్నేహితులు 34 సంవత్సరాల తరువాత కలిస్తే అది ఒక పండుగే. ఈ సందర్భంగా షాద్ నగర్ ఇదులపల్లి లో గల కోకో ప్లమ్స్ రిసార్ట్స్ లో ప్రభుత్వ పాఠశాల ఫరూక్ నగర్ షాద్ నగర్ లో 1990-91 ఎస్ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు 34 సంవత్సరాల తరువాత మళ్ళీ కలుసుకుని ఆనాటి స్మృతుల్ని నెమరువేసుకున్నారు. అందరు విద్యార్థులు కలసి ఒక్కొక్కరూ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్మృతులను నెమరేసుకొని ఆటపాటలతో అలరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో పలబట్ల ఆనంద్, ముబారక్ అలీ ఖాన్, కూచురి ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాస్, మంకల్ రాజు, చిన్న, మంగులాల్, సరాపు వెంకటేష్, వెంకట్ రెడ్డి సుధీర్ రెడ్డి, ఖాజాపాషా, బిక్షపతి, తుప్పుడు నర్సయ్య, రఫీ, అజ్జు, గన్ను, ముబీన్ ఖాన్,మరియు మిగతా మిత్రబృందం పాల్గొన్నారు.

# అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

## విడుదల ప్లాన్ జూలైకి వాయిదా

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట. మరి జూలై రెండో వారంలో


అయిన 'ఘాటీ' కి సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉందంటారా..?

# జూన్ 5న కమలహాసన్ థగ్‌లైఫ్ విడుదల

**- ఆగస్టులో ఓటిటిలోకి అంటూ అప్పడే ప్రచారం**

కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హీరో మాత్రమే కాదు నిర్మాత కూడా. ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్, దర్శకుడు మణిరత్నానికి చెందిన మద్రాస్ టాకీస్, ఉదయనిధి స్టాలిన్‌కు రెడ్ఫ్ జెయింట్ ఫిలింస్ మీద సినిమా రూపొందింది. ఇక..ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రాగా. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ గురించి కమల్ హాసన్ క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా ఓ మీడియాతో ముచ్చటించగా.. ఓటీటీలోకి ఎప్పుడు వస్తుంది? అంటే.. 'ఆగస్టు వరకు వెయిట్ చేయాలి. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే మా సినిమా ఓటీటీ లోకి వస్తుంది' అని కమల్ హాసన్ స్పష్టం చేశారు. కాగా ఈ 'థగ్ లైఫ్' ఓటీటీ హక్కులను ఇంటర్నేషనల్ ఎ÷-లాట్‌ఫార్మ్ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా. తమిళం తో పాటు తెలుగు, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారట.






# మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

**• కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల**

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్. 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం. ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా, ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు.



# అవకాశాలు రాకుండా తొక్కేశారు

**• దర్శకుడు త్రివిక్రమ్‌పై పూనమ్ విమర్శలు**

ఒకప్పటి పాపులర్ నటి పూనమ్ కౌర్ ఇటీవల వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌లని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర కామెంట్స్ చేస్తూ ఉంటుంది. గతంలో త్రివిక్రమ్‌పై పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్ చేయగా, ఇప్పుడు దానిపై మరోసారి స్పందించి వార్తలలో నిలిచింది .నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. ఝాన్సీ గారితో మాట్లాడాను, కాని తర్వాత ఆమెని కలవలేకపోయిను. ఆమె బిజీగా ఉన్నారని, డిస్టర్బ్ చేయొద్దని చెప్పారు. అందుకే కలవలేకపోయాను. నేను త్రివిక్రమ్ శ్రీనివాస్ మీద కంప్లైంట్ చేశాను. రాజకీయ అండదండలతో ఎవరైతే తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను.. మెయిల్ చేసినట్టుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడతాను.. థాంక్యూ అని పూనమ్ పోస్ట్ వేసింది. తన వద్ద ఆధారాలు ఉన్నాయంటూ ఝాన్సీతో చాట్ చేసిన స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయటపెట్టారు. ఈ క్రమంలో మరోసారి వీరి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుని పూనమ్ కలవగా, అందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఆ ఫొటో చూసి త్రివిక్రమ్‌తో సమస్య సమసిపోయిందని , అందుకే కూటమి ప్రభుత్వంలో పవన్ ఉన్నా కూడా చంద్రబాబుని కలిసింది అని అంతా అనుకున్నారు. కాని ఇప్పుడు ఆమె పోస్ట్‌లు చర్చనీయాంశంగా మారాయి. మలయాళ ఇండస్ట్రీ, మీటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న టైంలోనే పూనమ్ కౌర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా అవకాశాల పేరుతో తనను ఛీట్ చేశారని.. ఇండస్ట్రీలో ఎదగకుండా తొక్కేశారని పూనమ్ పెద్ద ఎత్తునే విమర్శలు చేసింది. మాలో కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. అయితే దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజకీయంగా తనని ఇబ్బందికి గురి చేశారని, అందుకే అప్పట్లో వదిలేశానని చెప్పింది.

# హరిహర వీరమల్లు నుంచి మరో పాట




**• అసుర హననం అంటూ..**

## పవర్‌ఫుల్ సాంగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు. అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కొక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.